పోషక విలువలు గల ఆహారంతో ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల

పరిగి, ఏప్రిల్ 17: చక్కటి పోషక విలువలు గల ఆహారంతో ఆర్యోగానికి మేలు కలుగుతుందని పరిగి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల తెలిపారు. గురువారం పరిగి మండలం నస్కల్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పోషక విలువలు లోపిస్తే అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని చెప్పారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు చక్కటి పోషకాలు గల ఆహారం తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు, ఆయా సీజన్‌లలో లభించే పండ్లు తినాలన్నారు. పౌష్టికాహారంతో ఆరోగ్యం మరింత చక్కగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

వికారాబాద్, ఏప్రిల్ 17 : గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలని ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మోమిన్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో తాగునీటి ఏర్పాటు , పారిశుధ్య సౌకర్యాలపై చర్చించారు. తమ గ్రామాల్లోని అన్ని పాఠశాల భవనాలను కార్యదర్శులు సందర్శించి, వాడలేని తరగతి గదులు ఉన్నచోట విద్యార్థుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సంబంధిత పనులను పర్య వేక్షించాలని సూచించారు. సమావేశంలో డీఈ, ఎంఈఓ, ఏఈ పీఆర్ఆర్, ఎంపీవో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టీఎల్ ఎం మేళా

కులకచర్ల, ఏప్రిల్ 17: విద్యార్థుల సృజనాత్మకతకు టీఎల్ఎం ఉపయోగపడుతుందని ఎంఈవో అబీబ్‌హైమద్, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఘనాపూర్ ప్రాథమిక పాఠ శాలలో ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో టీఎల్ఎం మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో పీఏపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ భరత్ రెడ్డి, మండల నాయకులు గోపాల్‌నాయక్, బుచ్చిరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్ఫింగ్ ఫొటోలతో ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్

బంజారాహిల్స్, ఏప్రిల్ 17: మహిళా వ్యాపారవేత్తకు చెందిన ఫొటోలను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఘటనలో నిందితులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న మహిళా వ్యాపారవేత్తకు చెందిన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఫొటోలు అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడంతో పాటు ఫోన్ నంబర్ పెట్టి ట్యాగ్ చేశారు. ఆమెతో పాటు మరో మహిళా ఉద్యోగి ఫొటోలను సైతం ఇదే విధంగా పోస్ట్ చేసిన విషయాన్ని గుర్తించిన బా ధిత మహిళా వ్యాపారవేత్త పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST OF DOCUMENT

I, KATIKA REHAMATH BEE, W/o Katika Pasha Miyan R/o. H.No. 2-102, Patloor (V), Marpally Mandal, Vikarabad Dist., T.G. I have taken Document Xerox copies in Xerox shop at my village of patloor. While I am returning to my home on 15.04.2025. I Lost my Original Sale Deed Link Document No. 2753/2014. If anybody found please **Contact:**

9642070226

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రేపు భూభారతి పై అవగాహన

బంట్వారం, ఏప్రిల్ 17: ఈ నెల 19న బంట్వారం రైతు వేదిక వద్ద భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ విజకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసు కువచ్చిందని, చట్టంలోని అం శాలను, రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కారాలు తెలుసుకోవడానికి ఈ అవగాహన సదస్సు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతు సోదరులు వినియోగించుకోవాలని సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పరిగి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన గల పాఠశాలల ప్రహరీలకు వివిధ సామాజిక అంశాలకు సంబంధించిన చిత్రాలను వేయించారు. మున్సిపల్ నిధులతో పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ నెం.1, ప్రాథమిక పాఠశాలల ప్రహరీలకు స్వచ్ఛత, మొక్కల పెంపకం, చెట్లు నరికివేయరాదని, తడి, పొడి చెత్త వేర్వేరు చేసి వేయాలని, ఇతర అనేక అంశాలపై వేయించిన చిత్రాలు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. పాఠశాలల ప్రహరీలు అందమైన చిత్రాలతో చక్కగా కనిపిస్తున్నాయి. – పరిగి, ఏప్రిల్ 17

27న ప్రవేశ పరీక్ష

మర్పల్లి, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈ నెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రమీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా గత నెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్‌సైట్ https://telanganams.cgg.gov.in నుండి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఈ నెల 27న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 6వ తరగతి విద్యార్థులకు, 7,8,9,10 విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు పరీక్షలు నిర్వహించన్నుట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 6304927998 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా నాగరాజు బాధ్యతలు

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 17 : దుద్యాల మండల వ్యవసాయ అధికారిగా బదిలీపై వచ్చిన సదుల నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు.దుద్యాల ఇన్‌చార్జి ఏవోగా ఉన్న హిమబిందు తన రెగ్యులర్ స్థానం అయిన తాండూరుకు వెళ్లారు. రైతులకు వ్యవసాయ సంబంధిత సమస్యల పరి ష్కారం కోసం తాను ఎప్పుడు అందు బాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు.

కంకర రోడ్డుతో కష్టాలు..

కుక్కింద హైస్కూల్ నుంచి –గడ్డమీది గంగారం వరకు గ్రామాల మధ్య ఉన్న కంకర రోడ్డు

ధారూరు, ఏప్రిల్ 17: మండల పరిధిలోని కుక్కింద హైస్కూల్ నుంచి –గడ్డమీది గంగారం వరకు గ్రామాల మధ్య ఉన్న కంకర రోడ్డుతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని గడ్డమీది గంగారం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించి కంకర వేశారు. అంతలోనే ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో పనులు ఆపివేశారు అనంతరం కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 16నెలలు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా బీటీ రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలన్నారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందన్నారు.

అస్తవ్యస్తంగా హస్నాబాద్ ..

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 17 : దుద్యాల మండలం హస్నాబాద్ గ్రామం లో కొత్తగా ఏర్పాటైన కాలనీలో మత్స్యశాఖ భవనం దగ్గర ఉన్న మురు గుకాలువ చెత్తకాగితా లు, ప్లాస్లిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో పక్కన ఉన్న గుంతలలోకి మురుగునీరు చేరడంతో దోమలు, పందులకు ఆవా సాలుగా మారింది. దీంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో పలుకాలనీలలో ప్రధాన రహ దా రులపై నుంచి మురుగునీరు పారడంతోపాటు ఊరు మధ్యలో ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాలలోకి మురుగునీరు చేరి పెద్ద కుంటలుగా మారు తున్నాయి.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 17:గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఎంపీడీవోలు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ అధికారులు, స్థానిక ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నీటి నిల్వ కోసం ట్యాంకుల కెపాసిటీ పెంచి, పైపులైన్ల లీకేజీలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పాడైన బోర్ల మరమ్మతులను చేపట్టాలని సూచించారు. మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను ప్రారంభించాలన్నారు. భూభారతి పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. తాండూరు మున్సిపల్‌లో ఎస్‌డీఎఫ్ పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. మేజర్ సమస్యలు ఎక్కడున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను, నేతలకు సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న చోట్ల ప్రత్యేక నిధులను విడుదల చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూద్దామని పేర్కొన్నారు.

మహిళా సంఘాల పటిష్టతకు కృషి

బండవెల్కిచర్లలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఏపీఎం శోభ

కులకచర్ల, ఏప్రిల్ 17: సహకార సంఘం బైలాను అనుసరించి పద్ధతి ప్రకారం కులకచర్ల మండలంలో గ్రామ సంఘాలకు ఎన్నికలు నిర్వహించినట్లు కులకచర్ల ఏపీఎం శోభ అన్నారు. గురువారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో బండవెల్కిచర్ల 2 గ్రామ సంఘం మహాసభ సమావేశం నిర్వహించి గ్రామ సంఘానికి ఎన్నికలు నిర్వహించి నూతన పాలక వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలను పటిష్టం చేసేందుకు తమ వంతు కృషిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గ సభ్యులను, పాత సభ్యులను సన్మాణించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీలు, బండవెల్కిచర్ల క్లస్టర్ వీవోఏలు, గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హిమోఫిలియా జన్యు సంబంధమైన వ్యాధి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

వికారాబాద్, ఏప్రిల్ 17 : హిమోఫిలియా వ్యాధి ఒక జన్యు సంబంధమైనదని, ఇది వంశపారంపర్యంగా సంక్రమించవచ్చని జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమోఫిలియా జబ్బు ఉన్న వారిలో రక్తం గడ్డకట్టే స్వభావం తక్కువగా ఉంటుందన్నారు. కాబట్టి గాయాలైనప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు అధికంగా రక్తస్రావం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి హిమోఫిలియా కేసులను గుర్తించి సకాలములో వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ నిరోషా, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారిని, డీఐవో డాక్టర్ బుచ్చిబాబు, కొత్త గడి వైద్యాధికారిని కృపాలత, డిప్యూటీ డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యాలాల, ఏప్రిల్ 17: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం ప్రధానోపా ధ్యాయురాలిగా పని చేసి పదవీ విరమణ పొందిన మాధురిని ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ శివకుమార్, సీనియర్ నాయకులు , తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆశన్న, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలో విద్యోలు సమావేశం ఏర్పాటు చేసి మండల పీఆర్టీయూ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, ఇతర ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు , విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు.

కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 17 : ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులపై కేసులు నమోదు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయాలని గురువారం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగంగా దహనం చేయడం పై మండిపడ్డారు. ఇందుకు కారకులైన కాంగ్రెస్ పార్టీ పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారితో పాటు వికారాబాద్ బీజేపీ సీనియర్ నాయకులు యాదగిరి, మోహన్ రెడ్డి, సుధాకర్ ఆచారి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

బొంరాస్‌పేట, ఏప్రిల్ 17: మండల పరిధిలోని బాపల్లితండా అనుబంధంగా ఉన్న సీత్యా నాయక్ తండాకు చెందిన శంకర్ నాయక్ తండ్రి లక్ష్మణ్‌నాయక్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కు ను మాజీ సర్పంచ్ మోత్యానాయక్ అందించారు. కార్యక్రమంలో సంతోష్‌నాయక్, మహేందర్ సింగ్, దాస్యనాయక్, గోపాల్ నాయక్, హన్మ్యనాయక్, జగన్నాథ్, విశేష్, వసంత్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 838 of 2024

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
LANKELA RAVINDER REDDY & Others ...Opponents

NOTICE

To,
O-5 DODDA JITENDRA REDDY,
S/o.Pratap Reddy,
R/o.Plot No. 47,3rd Left
Maytri Kannaiah Avenue,
Near. Sivalayam,
Hayath Nagar,
K.V.R.Reddy Dist.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ ఆర్.ఆర్. జిల్లా, మహేశ్వరం మండలం, సుభాన్‌పూర్ గ్రామం వద్ద గల సర్వే నెం. 41/ఆ1/2/1 విస్తీర్ణం ఎ. 0-04 గుంటలు, సర్వే నెం. 41/ఉ2 విస్తీర్ణం ఎ. 0-10 గుంటలు మరియు సర్వే నెం. 42/ఉ2 విస్తీర్ణం ఎ. 0-13 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 0-27 గుంటల వ్యవసాయ భూములు, **సరిహద్దులు:** (1) సర్వే నెం. 41/ఆ1/2/1 విస్తీర్ణం ఎ. 0-04 గుంటలు, సర్వే నెం. 41/ఉ2 విస్తీర్ణం ఎ. 0-10 గుంటలకు **సరిహద్దులు: ఉత్తరం:** అమిత్ బాబులాల్ మరియు ఎం.రాధాకృష్ణ భూమి, **దక్షిణం:** JJR రిసార్ట్స్ మరియు BSR ఆగ్రో భూమి, **తూర్పు:** సర్వే నెం. 42/ఉ2లో భూమి (కె.శేఖర్ భూమి), **పడమర:** అయ్యవారి పల్లి నుండి పెంజర్ల రోడ్, (2) సర్వే నెం. 42/ఉ2 విస్తీర్ణం ఎ. 0-13 గుంటలకు **సరిహద్దులు: ఉత్తరం:** ఎం.రాధాకృష్ణ & ఇతరుల భూమి, **దక్షిణం:** పారుగువారి భూమి, **తూర్పు:** అయ్యవారి పల్లి నుండి కె.కె. బస్తీ రోడ్, **పడమర:** సర్వే నెం. 41/ఆ1/2/1 మరియు 41/ఉ2లో భూమి (కె.శేఖర్ భూమి) వంటి హద్దులు గల వ్యవసాయ భూములను దాని చట్టబద్ధమైన యజమానులు మరియు స్వాధీనదారులు శ్రీ కాసన్నగారి శేఖర్, తండ్రి: బాలయ్య వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు మరియు నా క్లయింట్ భూమి యజమానికి టోకెన్ అడ్వాన్స్ చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేలేడీడ్ పొందుటకు ఉద్దేశిస్తున్నారు మరియు ఎవరైనా పై సదరు భూమిపై ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్, ప్రయోజనం లేదా స్వాధీనత కలిగి ఉన్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత డాక్యుమెంటరీ రుజువుతో వారి అభ్యంతరాలను దాఖలు చేయవలెను, లేనిచో అమ్మకం లావాదేవీని పూర్తి చేస్తాం మరియు ఆ తరువాత ఎలాంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

సం/- డీ. సంగప్ప, B.Sc., LL.B., అడ్వకేట్
ఫ్లాట్ నెం. 103, శ్రీ వెంకట సాయి నిలయం, ఫ్లాట్ నెం. 149, స్నేహిత హిల్స్, ఫేజ్-I, పీరంచెరు, PBEL సిటీ దగ్గర, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, ఆర్.ఆర్. జిల్లా-500 086, TS.
ఇ-మెయిల్: sangappa5979@gmail.com,
సెల్: 9666135775
తేది: 17-04-2025

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ దిగువ తెలిపిన వాటిని కొనుగోలు చేయదలిచారు:

ఖానామెట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, GHMC పరిధి, రంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం. 41/14లో ప్లాట్ నెం. 16 (లాట్ నెం. 53) 7502 చ.గజాల విస్తీర్ణం మొత్తం భూమిలో 2500 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తు, **GCP రియల్ ఎస్టేట్ LLP (PAN: AAXFG5385R), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని నిర్దిష్ట భాగస్వామి శ్రీ రమేష్ కుమార్ పద్మనాభుని, తండ్రి: స్వర్గీయ పి.పాపయ్య శెట్టికి** చెందినది మరియు దాని సరిహద్దులు: ఉత్తరం: 30 M వెడల్పు రోడ్, దక్షిణం: మారుతి సుజుకి షోరూం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ప్లాట్ నెం. 16 పడమర భాగం (లాట్ నెం. 53).

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయిమ్‌లు లేవని భావించబడును మరియు ఆ తరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణించబడవు. నా క్లయింట్ సేలేడీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

దేవాకర్.పి, అడ్వకేట్
ప్లాట్ నెం.180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం. 4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500 026,
ఫోన్: 27055585/27716501/ 27731757/27735558,
మొబైల్ నెం. 9849025380.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

మామిడికాయలకు వెళ్లి..

విద్యుదాఘాతంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

చేతన్‌రెడ్డి(ఫైల్)

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : మామిడికాయల కోసం తోటలోకి వెళ్లి విద్యుదాఘాతానికి గురై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందిన సంఘటన గురువారం శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా ఆనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన కె. చేతన్‌రెడ్డి(27) నగరంలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఆరు నెలల కిందట వివాహం చేసుకొని తాళ్ల గడ్డ ప్రాంతంలో నివాసముంటున్నారు. అయితే చేతన్‌రెడ్డి తన భార్యను పోటీ పరీక్ష రాయించేందుకు గురువారం మొయినాబాద్ మండలం భాస్కర ఇంజినీరింగ్ కళాశాలకు తీసుకెళ్లాడు. పరీక్ష ముగిసిన తర్వాత రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం భార్య స్వగ్రామానికి వెళ్తుండగా.. మార్గమధ్యలో శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామ శివారులో గోనేల యా దయ్య ముదిరాజ్‌కు చెందిన పొలంలో మామిడిచెట్లు కనిపించాయి. దీంతో వారిద్దరూ వెళ్లి మామిడి కాయలు కావాలని అక్కడ ఉన్న వారిని అడిగి లోపలికి వెళ్లి కాయలు తెంపుకొని తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ప్రహరీ లోపల ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలి చేతన్‌రెడ్డి షాక్‌కు గురై కిందపడిపోయాడు. దీంతో అతడి భార్య చూసి పెద్దగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొందరు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే సదరు వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. తాను పలుమార్లు సీపీఆర్ చేసినప్పటికీ కదలడం లేదని చేతన్‌రెడ్డి భార్య పేర్కొన్నారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో సైబర్ మోసం

బంజారాహిల్స్, ఏప్రిల్ 17: పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటన ఇచ్చి సైబర్ మోసానికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని నందినగర్‌లోని నౌషా బార్ అండ్ కిచెన్ రెస్టారెంట్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న గాజుల వెంకటేశ్ ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. పార్ట్‌టైమ్ జాబ్ కావాలా అంటూ ఓ ప్రకటన కనిపించింది. ఆ ప్రకటనలోని లింక్‌ను చూడగా.. వాట్సాప్‌లో వివరాలు పంపించారు. ఆన్‌లైన్‌లో ప్రొడక్ట్స్ కొనుగోలు చేయడంతోపాటు కమీషన్ పొందవచ్చని తెలిపారు. వారి మాటలను నమ్మిన వెంకటేశ్ ఐదారుసార్లు డబ్బులు పెట్టి ప్రొడక్ట్స్ కొనుగోలు చేయడం, వాటి మీద కమీషన్ పొందడం చేశారు. కొంత నమ్మకం ఏర్పడిన తర్వాత రూ.75,900 తన ట్రేడింగ్ అకౌంట్‌లో వేయగానే సైబర్ నేరగాళ్లు వెంకటేశ్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేశారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

6.7 కేజీల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 17(నమస్తే తెలంగాణ): ఒడిశా నుంచి గంజాయి దిగుమతి చేసుకున్న ఓ వ్యక్తిని ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.12లక్షల విలువజేసే 25.230కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరా